**కథానిక:**

# ఏమి మనుషులు!

శ్రీ పాలడుగు వెంకటేశ్వరరావు

"రైలురావటానికి ఇంకా అరగంటన్నై వుంది. పాడురైలు." అనుకుంది విసుగ్గా చేతివాచీ చూసుకుని జయ. ప్లాటుఫారం నిండా ఉమ్ములూ అవీ అవీ ఇలా చివరికి వచ్చి నుంచుంటే వెనకాల కాకి గోల. పట్టాల దగ్గర వెధవకంపు. రైలు ఇంజన్ల ధ్వనికి తలనొప్పి వచ్చేటట్టుంది. క్షణ క్షణానికీ ప్లాటుఫారంమీద జనం ఎక్కువవుతున్నారు. అయినా ఇదిగాని కాస్త ఆయనవచ్చి బండి ఎక్కించి వెళ్లకూడదూ? అంతా పట్టు ఒల! కోపంవచ్చినా, సంతోషం వచ్చినాపట్టలేరు ఆయన. అసలీ మగవాళ్లంతా ఇంతేనేమో! ఆడదాన్నిగదా! ఒక్కదాన్ని ఈసూటుకేసుతో ఎలా ఎక్కేది బండి! ఈ రద్దీలో" అనుకుంటూ చిన్నమొహం వేసింది జయ.

"షిఫాన్ చీర చాలా బావుందిరా" వెనక్కి తిరిగి చూసింది ఆమె. తీవ్రంగా ఆ మాటలన్న అతడు నాలిక్కరచుకొని తలప్రక్కకి తిప్పేశాడు. "అంతకంటె ఆకట్టుతీరు బావుందోయ్! అలాగేమో 'శారద'లో మీనాకుమారి కట్టిందనుకుంటా అంతేకదూ? ..." అంటున్నవాడు అంటున్నట్టే ఆగిపోయాడు భయంగా. రెండోవాడు ఆమెకళ్లలోని విస్ఫులింగాల్ని చూసి., "అమ్మో! ఏమోఅనుకున్నాం! ఇంకానయం చెప్పుకి పనితగిలేదేమో కదటోయ్" అనుకుని గుసగుసలాడుకుంటూ ఇద్దరూ గబగబా నడచి పోయారు. "వెధవలు! వేషంచూస్తే నాగరికత ప్రతిబింబిస్తుంది. చెప్పుకోవటం విద్యార్థులని. గుంటకాడి నక్కల్లా, పిల్లికళ్లూ వీళ్లూను." అనుకుంటూ రుమాలుతో మొహం తుడుచుకుంది ఆమె.

అమ్మయ్య! ఎలా అయితేనేం రైలు వచ్చేసింది. ఎలాగో ఎక్కేసరికి తలప్రాణం తోకకొచ్చింది. సూటుకేసు పైనపెట్టి బెంచీమీద కూర్చుందామె పమిట సర్దుకుని. "అబ్బ ఏం రద్దీ! మరీ ఈ పండగరోజుల్లో!" అంటున్నాడు ఒక కళ్ళజోడాయన. ఆయన తప్పించి ఆసెకండ్ క్లాసు కంపార్ట్ మెంట్‌లో ఎవరూలేరు.

పెట్టెలదీ పట్టుకుని ఒకావిడ ఎక్కింది. మనిషి ఒడ్డూ పొడుగూ బాగావుంది. కోల మొహం అదీ మొహం చురుకుగాఉంది. కళ్ళజోడాయన లేచి "ఇక్కడ కూచోండి." అన్నాడు "థాంక్స్ అక్కరలేదు."కటువుగాలని జయదగ్గర కొచ్చిందావిడ. కొంచెంచోటుచేసి "కూచోండి పాపం అలిసినట్టున్నారు. చెమటాలదీ పట్టినట్టుంది" అన్నది జయ చిరునవ్వు నవ్వుతూ. "అవునండి. బండిఅందదేమోఅని ఆదరాబాదరాగా వచ్చాను. మావారు మరీనండి. బండ్లేమో లేటుగా వస్తుంటాయి. మనం గడియారం చూసుకుని సరిగ్గా బండివచ్చే వేళకు వెడితేబావుంటూంది.' అంటారాయన. "ఒక అరగంట ముందే వెడితే పోయిందేమండి" అంటానునేను. మరేమో "అయితే మనకీ గడియారాలెందుకోయ్?" అంటారాయన. "మమ్మల్ని మూడు తిప్పలుపెట్టి ముప్పయి చెరువుల నీళ్ళు త్రాగించేందుకు"అంటే మూతి ముడిచి, కోపగించుకుంటారాయన అందామె నవ్వుతూ. పెదిమలు విచ్చి మెల్లిగా నవ్వింది జయ.

కళ్లజోడాయనపేపరులోమొహందాచుకున్నాడు.

"అసలీ మగవాళ్ళంతా వట్టి దగాకోరులండీ! అటుచూడండి" అంటూ వేలెట్టి బయటికి చూపిందామె. ఏమిటాఅని కుతూహలంతో, బయటకు చూసింది జయ. ఎవరోకుర్రాడు పువ్వుల కొట్లోంచి ఒక పావలాపెట్టి సంపెంగ పువ్వులుకాబోలు పొట్లంకట్టించుకుని తెస్తున్నాడు. టకప్ చేశాడు. నున్నగాదువ్విన క్రాపుతో నీటుగావున్నాడు. అతని మొహం బాధతో కుంచించుకొని ఉన్నది. ఏదో చెప్పలేని వేదన అతని మొహంలో ప్రస్ఫుటిస్తున్నది. దీనంగా ఉన్న అతని మొహం ఏదో పోగొట్టుకుంటున్నట్టున్నది. మరి ఆ పువ్వులెందుకో?...— "చూశారా! అంత వేదనగావున్న అతడు ఆ పువ్వులెందుకు కొన్నట్టో?" అన్నదావిడ జయని భుజంమీద తడుతూ" అవును చూద్దాం ఉండండి అంది జయ మెల్లగా.

మెల్లగా నడిచి అతడు సక్కపెట్టె వద్దకి వెళ్లాడు. "శారదా" అని పిలిచాడు. మెల్లగా ఒ పిల్లతల బయటికిపెట్టింది. మొహం కోలగా వుంది. పెద్దపెద్ద కళ్ళు కప్పుకున్న విశాలమైన రెప్పలు తెలిరేకుల కలువ పువ్వు అందాలని జ్ఞప్తికి తెస్తోంది. "సన్నటి పసిడి శలాకలా ఉందాపిల్ల" అన్నదావిడ ఆశ్చర్యంగా జయను చూసి.

"ఈ పువ్వులు సంచీలో పెట్టు" అన్నాడా కుర్రాడు. పొట్లందీసి దాచి ఆవిడ మళ్ళీ కిటికీ దగ్గరకి వచ్చింది. అతడు ఆవిడ చేతిని తనచేతిలోకి తీసుకున్నాడు."జాగ్రత్తగా వెడతావ్‌గదూ?" 'ఊ' అందామె చిన్నగా నవ్వి. 'వెధవ పండుగలు!" "అవును" మీరుకూడా రారాదూ!" ఆశగా చూసిందామె." "ఆఁహా! ఆ ధర్మరాజుకి ఢింకీ కొట్టడం మరి నావల్లకాదు." నిస్సహాయంగా చూశాడు అతడు.

"అమ్మనీ నాన్ననీ అడిగానని చెప్పు!" 'ఊ' "వీలుంటే నేనుకూడా వస్తానులే దసరాకి". "వస్తారా తప్పకుండా రండి! నాలుగైదురోజులు ముందేరండి!" ఆశగా చూసిందామె. "సాధ్యపడాలిగా!" నిస్సహాయంగా చూశాడతడు. పేలవంగా నవ్విందామె.

"అన్నట్టు మరిచిపోయాను. ఇవికూడా నీదగ్గరవుంచు." రెండు వదిరూపాయల నోట్లు అందివ్వబోయాడు జేబులోంచితీసి. "ఎందుకూ ఇందాక ఇచ్చారుగా." "ఉంచు. ఎందుకైనాపనికి రావచ్చు. పొరుగూరు బయలుదేరిం తరువాత..." అన్నాడు అతడు వాటినావిడ చేతులోపెడుతూ "చూశారా! అతడెంతమంచివాడో" అందిజయ ఆవిణ్ణిచూసి. "ఆ ఎన్నాళ్ళు... ఇది? మొదట్లో మాఆయనా ఇంతే మల్లెపువ్వులు తెచ్చిఇచ్చేవారు. నేనో పువ్వునన్నట్టు ఎక్కడ నలిగిపోతానోనని ఎంత జాగ్రత్తగా వుండేవారు! ఏదీ ఆ ఇది ఇప్పుడేది..? నాలుగురాళ్ళు ఈ దసరాకి మా వాళ్ళింటిదగ్గర గడిపి వద్దాంరండి...! అంటే నామాట వింటేనా...? ఎవరో మిత్రుడట! ఆదర్శ వివాహం చేసుకుంటున్నాడట. అందాక వెళ్ళిరావాలిట. ఎవరో బ్రాహ్మడట. క్రిస్టియన్ని చేసుకుంటున్నాడట. ఏమోనమ్మా! ఏమిటోగాని ఈ మగవాళ్లకి ఈ మధ్య పాడుబుద్ధులన్నీ పుడుతున్నాయి."

కళ్ళజోడాయన నవ్వుకుంటున్నాడనుకుంటూ పేపరుచాటునుంచి. ఆవిడ మూసకొట్టి అటువేపు చూసింది. జయ జేబురుమాలుతో నోరు కప్పుకుని నవ్వాపుకోలేక ఉక్కిరి బిక్కిరైంది.బయలుదేరుతున్న దానికి సూచనగా రైలుకూతేసింది.

"తొందరగా వచ్చేయ్! వస్తావుగా" అన్నాడు కుర్రాడు కిటికీ పక్కన బండితోపాటు మెల్లగా నడుస్తూ. "మీరు వస్తున్నారుగా" అందామె అతని మొహంలోకిచూస్తూ. "అవును నిజమే గదూ. వస్తాలే. తప్పకుండా వస్తాను." తడబడుతూ ఆమె చేతిని ప్రేమగా నిమిరాడు. "దసరాకి నాన్నగారిచేత 'గేబర్డీన్'పాంట్ కుట్టిం చిస్తాను. సరేనా?" అందావిడ. "అవన్నీ నాకుకావాలన్నానేమిటి? నాకు నువ్వుకావాలి" అన్నాడు అతడు విసురుగా నడుస్తూ. "వాళ్లెద్దురూ" అందామె సంతోషంతో మొహం పక్కకు తిప్పుకుని. "సరేలే జాగ్రత్తగావెళ్ళు." వెనకాలనుంచి గట్టిగా కేకేశాడు అతడు. బండి స్టేషన్‌విడిచిపెట్టి వచ్చేసింది.

"అదే! ఏమిటే పొట్లం! అంటూ విప్పి చూసిందామె. మల్లె పువ్వులు! అబ్బ ఏంవాసన!! వాసనచూసిపోయింది జారిందేమో" అంటూ ఆవిడ నాటిని మాల కట్ట సాగింది. ఒక దండపూర్తి చేసి జయ జడలో ముడిచి ఇంకొటి తనకోసం గుచ్చుకొంటూందామె. "ఈ మగవాళ్ళున్నారు చూశారూ! వాళ్ళని నమ్మ కూడదండీ" "మరి మగవాళ్ళని ఆడవాళ్ళూ ఆడవాళ్లని మగవాళ్లూ

